ఆనాటి సందడి ఏమాయె..?

కళ తప్పిన కారేపల్లి సంత

- ఈ ఏడాది రూ.6.63 లక్షలు పలికిన వేలం
- నూతన హక్కుదారునితో ఆదరణ పెరుగుతుందని ఎదురుచూపు



కారేపల్లి సంత (ఫైల్)

కారేపల్లి: ఒకప్పుడు వైభవంగా సాగిన కారేపల్లి సంత నేడు కళావిహీనంగా మారింది.. అప్పటి సందడి కనుమరుగైపోయింది. ఈ మేరకు 40 ఏళ్ల చరిత్ర ఉన్న సంతకు పూర్వవైభవం వచ్చి కళకళలాడేనా అని ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. దేవాదాయ ధర్మదాయ శాఖ పరిధిలోని కారేపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం ప్రాంగణంలో ప్రతీ ఆదివారం సంతను నిర్వర్తిస్తున్నారు. 15 ఏళ్ల క్రితం కారేపల్లి సంత అంటే కారేపల్లి మండలంతో పాటు, చుట్టు పక్క మండలాలైన కామేపల్లి, బయ్యారం, గార్ల, డోర్నకల్, టేకులపల్లి, ఇల్లందు ప్రాంతాల నుంచి వేలాదిగా ప్రజలు రావడంతో పశువులు, జీవాలు బేరాలు జోరుగా సాగేవి. వీటితో పాటు పచారి వస్తువులు, కూరగాయలు, కిరాణా సరుకులు, బట్టలు, గృహోపకరణ వస్తువులు, వ్యవసాయ పనిముట్లు సైతం కారేపల్లి సంతలో లభించేవి. దీనికి తోడుగా, సంతకు వచ్చిన వారికి ఆటవిడుపుగా ఆనందాన్ని పంచేందుకు సర్కస్ ఫీట్లు, లాటరీలకు సంబంధించిన బంఫర్ ఆఫర్లు సైతం ఉండేవి. దీంతో సంతలో దుకాణాలు ఏర్పాటు చేసుకునే చిరువ్యాపారులు సైతం వారానికి సరిపడా జీవనం వారికి లభించేంది. ఏడాదికే ఏడాది కారేపల్లి సంతకు పశువులు, జీవాలు తీసుకరాకపోవటంతో రైతులు, బేరగాళ్లు సైతం తగ్గిపోయారు. చిరువ్యాపారులు సైతం బేరాలు లేకపోవటంతో దుకాణాలు ఏర్పాటు చేయటం మానేశారు. దీంతో దేవస్థానానికి వచ్చే ఆదాయం సైతం తగ్గిపోయింది.

మెయిన్‌రోడ్డుపై లేకపోవడమే..

కారేపల్లి సంత మెయిన్ రోడ్డులో లేకపోవటం, సంతలో దేవాదాయ శాఖ కనీస సౌకర్యాలు కల్పించకపోవటం, చుట్టు పక్కల మండలాల్లో సైతం పండితాపురం, టేకులపల్లి, కురవిల్లో సంతలు ఏర్పడటం, ఈ సంతలన్నీ మెయిన్ రోడ్డుపైనే ఉండటంతో కారేపల్లి సంతకు ఆదరణ కరువైందని పలువురు అంటున్నారు. ఏదిఏమైనా సంత ప్రజాదరణ కోల్పోవటంతో జనాలు లేక, బేరాలు లేక పలుచబడి దీనంగా కనబడుతుంది.

గరిష్ట వేలంతో ఆదరణ పెరిగేనా?



ఈ ఏడాది సంత దక్కించుకున్న హక్కుదారుడికి సన్మానం (ఫైల్)

ఈ ఏడాది కారేపల్లి సంత బహిరంగ వేలం గరిష్ఠంగా రూ.6.63 లక్షలు పలకింది. గతేడాది సింగరేణి పంచాయతీ మాజీ సర్పంచ్ ఆదెర్ల స్రవంతి రూ.5.30 లక్షలకు కారేపల్లి సంతను వేలంలో దక్కించుకోగా, ఏడాది ఏకంగా కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ కుమారుడైన మేకల మహేష్‌బాబు రూ.6.63 లక్షలకు దక్కించుకున్నారు. దీంతో సంతకు ఆదరణ పెరిగి పూర్వవైభవం వచ్చేనా అని అని ప్రజలు ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. ఈ మేరకు పశువులు, జీవాల బేరగాళ్ల సంతలో క్రయవిక్రయాలు జరిపేందుకు సంతలో అన్ని సౌకర్యాలు కల్పించి, దేవాదాయ ధర్మదాయ శాఖ పేరుతో రశీదులు (రకం) ఉండటం, శాల్తీలకు తక్కువ రశీదు ధర కేటాయించటంతో బేరగాళ్లు ఆశక్తి చూపుతున్నారు. అదే విధంగా సంతలో నిర్వహించే చిరు వ్యాపారులకు తమ సరుకులు విక్రయాలకు సైతం తక్కువ ధరకే రశీదులు కేటాయిస్తామని ప్రచారం చేస్తుండటంతో సంతకు పూర్వవైభవం వస్తుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

సౌకర్యాలు కల్పిస్తే బాగుంటుంది



గత 15 ఏళ్ల క్రితం సంత బాగా జరిగేది. సంత జనాలతో కిక్కిరిసిపోయేది. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. సంతలో సౌకర్యాలు కల్పించాలి. సంత చుట్టు పెన్సింగ్ ఏర్పాటు చేసి, రెండు ద్వారాలు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. అదే విధంగా పశువులకు తాగునీరు, వర్షం వచ్చినప్పుడు పశువులు ఇబ్బంది పడకుండా సంతలో అక్కడక్కడ షెడ్లు ఏర్పాటు చేయాలి. కొత్త నిర్వాహకులతో సంత జోరుగా సాగుతుందని భావిస్తున్నాం.

– అజ్మీర వీరన్న, రైతు బొక్కలతండా

పూర్వవైభవం తీసుకొస్తాం..



ప్రజలు, దేవాదాయ శాఖ అధికారుల సహకారంతో సంతకు పూర్వవైభవం తీసుకొస్తాం. సంత అభివృద్ధితో పాటు, మాకు లాభాలు వస్తాయని ఆశిస్తున్నాం. దీనికి తోడు, చిరు వ్యాపారులకు సైతం కారేపల్లి సంతలో దుకాణాలు నిర్వహించుకునేందుకు తక్కువ రేటుకే అవకాశం కల్పిస్తాం. దీంతో సంతలో తాజాగా చౌకగా వస్తువులు లభిస్తాయి. కావునా కారేపల్లి వారాంతపు సంతను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.

– మేకల మహేష్‌బాబు, సంత హక్కుదారుడు

ప్రజల సహకారం అవసరం..



కారేపల్లి సంతకు పూర్వవైభవం తెచ్చేందుకు కృషి చేస్తున్నాం. గత ఏడాది కంటే ఈ ఏడాది వేలం పెరగడంతో దేవస్థానం ఆదాయం పెరిగినట్లయ్యింది. ఏడాది పాటు సంత నిర్వాహణకు హక్కుదారుడికి బాధ్యతలు అప్పగించాం. ఒప్పందం ప్రకారం నిబంధలకు అనుగుణంగా సంతలో సౌకర్యాలు కల్పిస్తాం. సంతకు పూర్వవైభవం తెచ్చేందుకు మండల ప్రజల సహకారం ఎంతో అవసరం.

– నల్లమోతు శేషయ్య, ఆలయ కార్య నిర్వహణాధికారి,

పెన్షనర్ల సమస్యలపై సీఎం సానుకూలం

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



రిటైర్డ్ ఉద్యోగులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

సత్తుపల్లిటౌన్: కనీస పెన్షన్, ఇతర పెన్షనర్ల సమస్యలపై సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించామని, వీటి పరిష్కారానికి సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. ఆదివారం సత్తుపల్లిలో జరిగిన ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం పరధిలోని సమస్యలను జిల్లా ఎంపిలు కేంద్రం దృష్టికి తీసుకెళ్తారని తెలిపారు. ఆర్థికంగా రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందన్నారు. గతంలో మద్దతు ఇచ్చినవిధంగానే భవిష్యత్‌లో కూడా పెన్షనర్ల సహకారం అందించాలన్నారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగులను ఘనంగా సత్కరించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆల్‌పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియోషన్ డివిజన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా వంగరి పద్మారావు, అధ్యక్షుడిగా కే.వైకుంఠరావు, ప్రధాన కార్యదర్శిగా బాల నాగేశ్వరరావు, కోశాధికారిగా జీవీఎస్.సాయిలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు గోపీచంద్, కే.నాగేశ్వరరావు, ఎం.లక్ష్మీనారాయణ, దుస్సా వెంకటేశ్వరరావు, ఎంఎస్ఆర్.శర్మ, ఎస్.రమేష్, పులిచర్ల నాగేశ్వరరావు, తాయారు, భూలక్ష్మీ, పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



మాట్లాడుతున్న నరేష్‌బాబు

వైరా: వైరా మండలంలో బూత్ లెవల్ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ జిల్లా కార్యదర్శి బండారు నరేష్‌బాబు అన్నారు. ఈ నెల 17 నుంచి పార్టీ ఆధ్వర్యంలో అక్టోబర్ 2 వరకు చేపట్టబోయే కార్యక్రమాలపై ఆదివారం వైరాలో టౌన్ అధ్యక్షుడు మనుబోలు వెంకటకృష్ణ అధ్యక్షతన కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, అనిల్, సీహెచ్ రామారావు, టి.సంధ్య, ఆదినారాయణ, కూరగాయల దిలీప్, రంగు రమేష్, సుభాష్, వేణు, ఉదయ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి



సమస్యలు తెలుసుకుంటున్న వీరభద్రం

వైరారూరల్: రాష్ట్ర వ్యాప్తంగా అద్దె భవనంలో ఉన్న గురుకులాల విద్యాలయాలకు సొంత భవనాలు నిర్మించి సౌకర్యాలు కల్పించాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మండలంలోని రెబ్బవరం బీసీ వెల్ఫేర్ గురుకులాల పాఠశాలను ఆదివారం ఆయన సందర్శించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సొంత భవనాలు లేక విద్యార్థులు అరకొర వసతులతో ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సొంత భవనాల నిర్మాణానికి నిధులు కేటాయించేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గీతామందిరంలో పూజలు



పారాయణం చేస్తున్న భక్తులు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని శ్రీ గీతాజ్ఞానమందిరంలో గల శ్రీ పార్థసారథిస్వామి ఆలయంలో ప్రముఖ ప్రవచన కర్త శ్రీమాన్ రామకృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో ఆదివారం తిరువాయిముజి సేవాకాలం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సామూహిక విష్ణు సహస్ర నామపారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో తిరునగరి వెంకటనర్సయ్య, గుడివాడ వెంకటేశ్వరరావు, బాల లీలాకృష్ణ, సురేష్, ప్రభాకరరావు, రామకృష్ణ, నరసింహారావు, రామానుజమ్మ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

చింతకాని: మండల పరిధిలోని నేరడ గ్రామంలో తాళ్లూరి మల్లికకు మంజూరురైన రూ.14 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కును సీపీఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు ఆదివారం పంపిణీ చేశబూరు. నాయకులు షేక్ దస్తగిరి, మట్టా రవి, గోగుల వెంకట్రావు, ఆందోని, పులిపాటి వీరభద్రం, వెంకన్న, గురుమూర్తి, మట్టా సీతారాములు, సీతయ్య, ప్రసాద్, నరేష్, నర్సింహారావు, పరికపల్లి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



చెక్కు అందజేస్తున్న నాయకులు

సమాజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలకపాత్ర



నూతన కమిటీని అభినందిస్తున్న నందిని

మధిర: సమజాభివృద్ధిలో జర్నలిస్టులది కీలకపాత్రని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నందిని అన్నారు. మధిరలోని పీవీఆర్ కల్యాణమండపంలో ఆదివారం ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ మేరకు ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ గౌరవాధ్యక్షుడిగా మక్కెన నాగేశ్వరరావు, అధ్యక్షుడిగా పాగి బాలస్వామి, కార్యదర్శిగా చేకూరి వినోద్, కోశాధికారిగా పల్లపోతు ప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు న ర్సింహారావు, మధిర సిటీ కేబుల్ నిర్వాహకులు తుళ్లూరు శ్రీనివాసరావు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు, శ్రీకృష్ణప్రసాద్, ఎమ్మార్పీఎస్ నాయకులు కూరపాటి సునిల్ మాదిగ, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిర్యాల రమణ గుప్త, సీపీఎం పట్టణ కార్యదర్శి పడకంటి మురళి, పీఆర్‌టీయూ నాయకులు రంగారావు, బ్రహ్మ రెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నాగుర్ వలీ, స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జంగా నర్సింహారెడ్డి, కనుమూరు వెంకటేశ్వరరావు, మొండితోక జయాకర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

చింతకాని: మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో నూతలపాటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్‌లో చేరారు. వారికి డిప్యూటీ సీఎం సతీమణి మల్లు నందిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మండల పరిధిలోని లచ్చగూడెం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ నాయకులు కొప్పుల బుచ్చయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు కొండబాల కోటేశ్వరరావు, నూతి సత్యనారాయణ, మండల అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, నాయకులు కన్నెబోయిన గోపి, మడుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, కొప్పుల గోవిందరావు, బండెల నాగార్జున్, నెల్లూరి కోటేశ్వరరావు, నూతలపాటి మంగతాయమ్మ, చల్లా అచ్చయ్య, బత్తుల శ్యాంసుందర్‌రావు, సారిక వెంకటేశ్వర్లు, జానపాటి ఆదినారాయణ పాల్గొన్నారు.

డిగ్రీ ప్రవేశాలకు స్పాట్ అడ్మిషన్లు

సత్తుపల్లి: సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు సోమ, మంగళ వారాల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగి ఆసక్తి గల విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను కళాశాలను సంప్రదించాలని తెలిపారు. ప్రవేశానికి ఇదే చివరి అవకాశమని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహసీల్ ముట్టడిని విజయవంతం చేయండి

తల్లాడ: ఈ నెల 15న సోమవారం దివ్యాంగులు, వితంతువులు, వృద్ధుల ఆసరా ఫించన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ముట్టడి చేయనున్నట్లు దివ్యాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా గౌరవాధ్యక్షుడు దుద్దుకూరి సురేష్ అన్నారు. మండలకేంద్రంలో ఆదివారం జరిగిన దివ్యాంగుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పింఛన్లు పెంపునకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో విహెచ్‌పీఎస్ మండల అధ్యక్షులు మోదుగు కృష్ణ, ఎక్కిరాల నాగేశ్వరరావు, కృష్ణ, అద్దంకి నరసింహారావు, ఆదాం, యేసయ్య పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గుంత..



బోనకల్: మండలంలోని బ్రాహ్మణపల్లి బీసీ కాలనీలో మురికిగుంత ప్రమాదకరంగా మారింది. వర్షానికి నీరు నిలిచి గుంత కనబడకపోవడంతో చిన్న పిల్లలు గుంతలో పడే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురుగు గుంత దోమలకు ఆవాసంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతను పూడ్చి మురుగు నీటిని బయటకు పంపించే మార్గాన్ని చూడాలని కోరుతున్నారు.

కార్యాలయాల్లో సౌకర్యాలు కరువు

- ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రజలకు అసౌకర్యం..
- ఉన్న ఒక్క మూత్రశాలకూ తాళం
- తాగునీరు, కుర్చీలు కరువు, గంటల కొద్దీ పడిగాపులు



మండల విద్యావనరుల కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్లు



ఉన్న మూత్రశాలకు తాళం వేసిన దృశ్యం

ముదిగొండ: మండలంకేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారికి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. ప్రభుత్వం ప్రతీ కార్యాలయానికి నెల వారి బిల్లులు, వాటి ఖర్చులు, జమలు ప్రతీ నెల ఆయా కార్యాలయాల సిబ్బంది లెక్కలు చూపించాల్సిందే. ప్రభుత్వం తరుపున పబ్లిక్ సర్వెంట్‌గా ఉద్యోగ బాధ్యతలు ఉత్తర్వుల ప్రకారం నిర్వర్తించినా... ప్రజలకు సరైన సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమౌతున్నారని విమర్శలున్నాయి. వీటికి ప్రతి కూలంగా, ప్రత్యామ్నాయంగా అనుసరించే క్రమాన ప్రజలకు ఉపయోగపడడం లేదు. దీంతో ప్రజలు ప్రతీ రోజు ఇబ్బందులు పడుతున్నవారు చాలా మంది ఉన్నారు.

ఒకే ఆవరణలో కార్యాలయాలు..

మండలపరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయం, మండల విద్యావనరుల కేంద్రం, ఒకే ఆవరణలో ఉండడంతో నిత్యం వివిధ పనులపై వచ్చే ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించినా నిరుపయోగంగా ఉన్నాయి. వాటికి ఎప్పుడూ తాళాలు వేసి ఉండడం, ఒక వేళ తాళం తీసి ఉన్నా నీటి సౌకర్యం ఉండదు. పురుషులైతే ఆరుబయటకు, రోడ్ల పక్కకు వెళ్లాల్సిందే.. మహిళల పరిస్థితి చెప్పలేనిది కానిది. కార్యాలయాల్లో తాగునీటి వసతి సరిగా లేక బయట టీ స్టాళ్లకు వెళ్లాల్సిందే. ఇక వివిధ పనుల నిమిత్తం వచ్చిన ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో లేని అధికారుల కోసం గంటల కొద్దీ నిల్చుని పడిగాపులు కాయాల్సిందే. కార్యాలయాల మెట్లపై, గోడలపై, చెట్ల కింద కూర్చోవాల్సి వస్తోందని వాపోతున్నారు.



పరిషత్, తహసీల్ సముదాయం..

శిథిలావస్థలో భవనాలు..



మెట్లు శిథిలావస్థకు చేరడంతో అడ్డుగా పెట్టిన డోర్

తహసీల్దార్ కార్యాలయానికి ఎక్కేందుకు ఐరన్ మెట్లు శిథిలావస్థకు చేరడంతో తలుపును అడ్డు పెట్టి ఉంచారు. ఇక మండల విద్యావనరుల కేంద్రంలో మరుగుదొడ్లు శిథిలావస్థలో ఉన్నాయి. ఉపయోగంలో లేకపోవడంతో ఇక్కడ ఇదే ఇబ్బంది దాపురించిందంటున్నారు. మండలపరిషత్ సమావేశాలకు వచ్చిన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కాస్త ఇబ్బంది పడాల్సిందే. తహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ గది, రికార్డుల గది, వరండాకుపై పెచ్చులూడి కింద పడుతున్నాయి. శిథిలావస్థకు చేరి ఇనుప చువ్వలు తుప్పు పట్టి కనిపిస్తున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయభ్రాంతుల్లో సిబ్బంది, ప్రజలు ఉన్నారు. కనీస మరమ్మతులు, సౌకర్యాలు కల్పన లేకపోవడంతో సిబ్బంది, కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదని చెబుతున్నారు. వర్షాలకు కార్యాలయ ఆవరణలో చిన్నపాటి చెరువును తలపిస్తుంటుంది. సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పటికైనా కార్యాలయాల్లో కనీస సౌకర్యాలైన మూత్రశాలలు, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, బల్లలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బందులు తప్పడం లేదు



ఎప్పుడో ఒక సారి పని నిమిత్తం కార్యాలయానికి వస్తే కూర్చోడానికి సరైన కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత అధికారులపైన, పాలకులపైన ఎంతైన ఉంది.

– మంకెన దామోదర్, మాజీ వైస్ ఎంపీపీ, ముదిగొండ

సౌకర్యాలు కల్పిస్తాం..



ఎంఈఓ కార్యాలయం వెనుక ఉన్న మూత్రశాల పని చేయడం లేదు. శిథిలావస్థలో ఉంది. ఉన్న మరుగుదొడ్డికి, మూత్రశాలకు నీటి సౌకర్యం లేక తాళం వేశారు. మరమ్మతులు చేయిస్తాం. సౌకర్యాలు కల్పిస్తాం.

– శ్రీధర్‌స్వామి, ఎంపీడీఓ, ముదిగొండ

క్లుప్తంగా

ఇరిగేషన్ ఎంప్లాయీస్ అధ్యక్షుడిగా రమణారెడ్డి



బోనకల్: ఇరిగేషన్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కమిటీ అధ్యక్షుడిగా బజ్జూరి రమణారెడ్డి రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండలకేంద్రంలో కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రమణారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డి.తమ్మారపు వెంకటేశ్వర్లు, ఏఈఈలు సామ్రాజ్, ఏడుకొండలు, తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వితరణ



ఫర్నీచర్ అందజేస్తున్న సమితి సభ్యులు

తల్లాడ: మండలంలోని గొల్లగూడెంలో రెండు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆదివారం సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.10 వేలు విలువైన ఫర్నీచర్ వితరణగా అందజేశారు. ఈ మేరకు శనివారం ఎంపీడీఓ ఏనుగు సురేష్‌బాబు చేతుల మీదుగా పిల్లలకు బేబీ చైర్స్, కుర్చీలు, వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సన్‌రైజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మాలతీదాస్, ఉపాధ్యక్షులు ఏనుగు శివ రాఘవ, కిరణ్‌బాబు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఉద్యోగం సాధించిన యువతికి సన్మానం



లావణ్యను సత్కరిస్తున్న ఉపాధ్యాయులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల గ్రామానికి చెందిన మేకల లావణ్య సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్రెడిట్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించడంపై హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు పదో తరగతిలో బోధించిన ఉపాధ్యాయులు మాచినేని మధు, రామానుజాచార్యులు ఆదివారం తనికెళ్లలోని ఆమె ఇంటిలో ఆమెను ఘనంగా సత్కరించి జ్ఞాపిక బహూకరించారు. ఈ కార్యక్రమంలో లావణ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..



పరామర్శిస్తున్న జలగం

తల్లాడ: అనారోగ్యంతో మృతి చెందిన కాంగ్రెస్ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు సరికొండ పాండురాజు సతీమణి సరికొండ హనుమాయమ్మ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి జలగం ప్రసాదరావు ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, కేతేపల్లి భాస్కర్‌రావు, కాపా రామారావు, నాయకులు పాల్గొన్నారు.

అమర వీరుల ఆశయసాధనకు కృషి



నివాళులర్పిస్తున్న నాయకులు

బోనకల్: మండలంలోని రాపల్లి గ్రామంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు నల్లమల సత్యనారాయణ స్థూపం వద్ద సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, పలువురు నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిజాం నవాబును ఎందరో నేతలు ఎదిరించి పోరాడి అశువులు బాశారన్నారు. అమర వీరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏనుగు రామకృష్ణ, ఏనుగు రవి కుమార్, కొండపనేని రాధాకృష్ణ, ఏనుగు వేణు, తదితరులు పాల్గొన్నారు.